విద్యుత్ మరమ్మత్తులు చేసేందుకు వెళ్లి లైన్‌మెన్ మృతి

టేక్మాల్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త: విద్యుత్ మరమ్మత్తులు చేస్తూ ప్రమా దవాశాత్తు కుంటలో పడి లైన్ మెన్ మృతి చెందిన టేక్మాల్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఈవిధంగా ఉన్నాయి. గత రాత్రి కురి సిన వర్షానికి మండల పరిధి లోని ధనూర గ్రామ శివారులో గల ఈశ్వరుని కుంటలో 11కెవి లైన్‌వైర్ తెగి పక్క గామాలకు విద్యుత్ సరాఫరా నిలిచి పోయింది. శనివారం ఉద యం తెగిపోయిన విద్యుత్ వైర్లను అతికించేందుకుగాను బేతయ్య(52)తో పాటు మరో వ్యక్తి వెళ్లారు తిరుగు ప్రయాణంలో బేతయ్య ప్రమాదవాశాత్తు ఆ కుంటలో తీసిన జెసిబి గుంతలో పడి గల్లం తు అయ్యాడు. గజత గాళ్లను రప్పించి బేతయ్య మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతుని భార్య గంగమ్మ ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యప్తు చేస్తున్నట్లు ఎయస్ఐ దయనంద్ తెలి పారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతుడు బేతయ్య (ఫైల్)

యువకుడికి ఆన్‌లైన్ రుణ వేధింపులు

పాపన్నపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎంతోమది ప్రాణాలు తీస్తున్న విషయం తెలిసిందే. చాలమంది ఆన్‌లైన్‌లో వస్తున్న ప్రకటనలకు ఆకిర్షతులై రుణాలు అందుకుని ఆగ మైపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. లోన్ తీసుకునే వరకు కాకమ్మ కథలు చెబుతూ లోన్ తీసు కునేలా చేస్తారు. లోన్ తీసుకున్నాక సదరు వ్యక్తికి ఆ బ్యాంక్ వారు తమ తడాఖా చూపిస్తూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన పాప న్నపేటకు చెందిన యువకుడు ఆన్‌లైన్‌లో ప్రకటన చూసి ఒక యాప్ ద్వార 7వేల రూపాయలను రు ణంగా తీసుకున్నాడు. పరిస్థితి బాగులేకపోవడంతో సమయానుకూలంగా తీసుకున్న అప్పును తీర్చ లేక పోయాడు. నిత్యం ఫోన్లు చేస్తూ బెదిరింపులకు దిగడ, బెదిరంపు మెసేజ్‌లు పంపుతూ వేదిస్తుం డటం తో సదరు యువకుడు ఆవేదన, భయాంతోళనకు గురవుతున్నాడు. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకపోతే లీగల్‌గా చర్యలు తీసుకో వాలని కాని పంచాయితీ పెట్టడం ఏమిటని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆన్‌లైన్ రుణ బ్యాంక్ వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి.

జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని అక్టోబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

చిరుత సంచారం.. భయాందోళనలో ప్రజలు

చిరుత దాడిలో మేక మృతి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిరుత దాడిలో చనిపోయిన మేకను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

పెద్దశంకరంపేట, సెప్టెంబర్30 ప్రభాతవార్త: పెద్దశంకరంపేట మండలంలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. గత కొన్ని రోజుల క్రితం మండల పరిధిలోని కె. వెంకటాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో చిరుత పులి లేగదూడపై దాడి చేసి చంపేసింది. తరు వాత ఇప్పుడు టెంకటి గ్రామ శివారులోని కొండ ప్రాంతంపై గ్రామ స్తులకు చిరుత కనిపించడంతో వారు భయాందోళనకు గురవ తున్నారు. గత రెండు రోజులుగా కొండ ప్రాంతంపై చిరుత సంచా రంపై గ్రామస్థులు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. శనివారం ఉదయమే చిరుత మేకపిల్లపై దాడి చేసి చంపేసింది. దీంతో గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ సమాచారం తెలుసు కున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ సంఘటన స్థలాన్ని సందర్శిం చి చిరుత పాదముద్రలను గుర్తించారు. అదేవిధంగా చనిపోయిన మేకను కూడా పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా చిరుతను త్వరగా బంధించాలని మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ కోరారు.

కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పద్మాదేవేందర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

రామాయంపేట,సెప్టెంబరు 30,ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి కేసీఆర్ కుల సంఘాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, వాళ్లకి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రామాయం పేటలో ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడారు. చాలా గ్రామాలలో సంఘం భవనాలు లేకపోవడం వల్ల ఎక్కడో రోడ్డు పక్కన, లేదా చిన్న చిన్న గదుల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కుల సంఘాలకు స్థలం కేటాయించి భవనాలను నిర్మిం చుకోవడానికి నిధులను మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. దీంతో సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఐక్యతగా ఉండటానికి ఉపయోగపడుతాయన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ అన్ని కుల సంఘాలను సమానంగా చూస్తున్నారని, ఆమె పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించ డానికి ప్రోత్సహకాలతో పాటు కోట్లాది రుపాయల నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మెదక్ శాసనసభ నియో జకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని, దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయ లక్ష్మీ, యాదగిరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్‌బాదే చంద్రం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సరాపుయాదగిరి, కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుకా గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు, పాతురి ప్రభావతి, కిరణ్, ఎస్‌కే హైమద్, మహంకాళి దేవస్థానం సభ్యులు చింతల రాములు, మార్కు దత్తు సాగర్, ఆర్ఎస్ఎస్ నాయకులు కన్నాపురం కృష్ణగౌడ్ తదితరులున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

గజ్వేల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):
స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వైద్యుల సూచనలు పాటిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు రజితగౌడ్, వంటేరు గోపాల్‌రెడ్డి, అధికారులు, వైద్య అధికారులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మహిళా సంరక్షణ కోసమే సఖి, భరోసా కేంద్రాలు

మంత్రి తన్నీరు హరీష్‌రావు

భరోసా, సఖీ కేంద్రాలను డిజిపి అంజనీకుమార్, ఎడిజి శిఖగోయల్‌తో కలిసి ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మహిళా సంరక్షణ కోసం సఖి, భరోసా, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లతో పాటు బాల రక్ష భవన్ కేంద్రం కలిపి ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగిం దని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భరోసా, సఖి కేంద్రాలను మంత్రి హ రీష్‌రావు డిజిపి అంజనీకుమార్, ఎడిజి శిఖగోయల్‌తో కలిసి శనివారం ప్రారంభించి మాట్లాడారు. బాధిత మహిళలకు వ్యక్తిగత గోప్యతతో పాటు కౌన్సిలింగ్ లీగల్ సపోర్టుతో కూ డిన రక్షణ లభిస్తుందన్నారు. ఈ రక్షణ వ్యవస్థ ఉందని అం దరికీ తెలిసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. సిఎస్ఆర్ ద్వారా రూ. 1.8 కోట్లతో నిర్మించిన గొవ్రో పెట్రో కెమికల్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. డిజిపి అంజ నీకుమార్ మాట్లాడుతూ సిద్దిపేటలో భరోసా, సఖి కేంద్రా లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

2014లో ప్రారంభం చేసిన సఖి, భరోసా, వర్కింగ్ ఉ మెన్ హస్టల్, బాల రక్షణ భవన్ కేంద్రాలు దేశానికి అద ర్శంగా నిలుస్తున్నాయన్నారు. సిఎం కెసిఆర్ మహిళా భద్ర త కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలాఇపారు. ఎడిజి శిఖ గోయల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్‌లో మహిళా విభాగం కలిగి ఉందన్నారు. మహిళల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి పోలీసు స్టేషన్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి మహిళల అక్రమ రవాణా అరికడుతున్నామన్నారు. కార్యక్రమంలో రాజన్న జోన్ డిఐజీ కె.రమేష్‌నాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేత, అడిషన్ డీసీపీ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, పోలీసు అధికారులు మల్లారెడ్డి, రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సురేందర్‌రెడ్డి, రమేష్, సతీష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రవికుమార్, చేరాలు, భానుప్రకాష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగో పాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట నా కుటుంబం..మీకు సేవ చేయడం నా బాధ్యత

సిద్దిపేట నా కుటుంబం..మీకు సేవ చేయడమే నా బాధ్య త..ఎవరికి ఏ బాధ వచ్చిన నేను సేవ చేసేందుకు కష్టపడు తానని మంత్రి తన్నీరు హరీష్‌రా వు అన్నారు. నంగునూర్ మండల పరిధిలోని ముండ్రాయిలో శనివారం జిల్లా సహ కార కేంద్ర బ్యాంకు ప్రారంభించి మాట్లాడారు. రైతు బీమా రైతు కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. అసరా పెన్షన్‌తో అవ్వ తాతల ఆత్మగౌరవం పెంచిందు కెసిఆర్ అన్నారు. ఎరువుల కోసం కాంగ్రెస్ పాలనలో ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే రూ.10 లక్షలతో సిద్దిపేట జిల్లా కేం ద్రంలో నిర్మించిన నూతన శిశుగృహను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు.

చేర్యాల గురుకుల పాఠశాల పూర్తిగా అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు

చేర్యాల గురుకులం దుర్భరం

మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థలు.. అధికారుల పర్యవేక్షణ కరువు

చేర్యాల,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : చేర్యాల పట్టణంలోని గురుకుల పాఠశాలలో మౌ లిక వసతులు పూర్తిగా అధ్వనంగా ఉనా న్నాయి. గురుకుల పాఠశాల అంటే ఆహ్లాదకరమైన వాతావరణం మంచి చదువు పౌష్టికాహారం అనుకుంటారు. అక్కడ తమ బిడ్డలను చేర్పిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని వ్యవసాయం, కూలీ ఇతర పనులతో దుర్భర జీవితం గడిపే తల్లితండ్రులు ఎన్నెన్నో ఆశలతో గురుకులాల్లో చేర్పిస్తుంటారు. కాని చేర్యాల సాం ఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరిస్థితిని చూస్తే మాత్రం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతధికారుల పర్యవేక్షణలోపం, నిర్వహకుల నిర్లక్ష్యం కారణంగా దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని బయటకు చెబితే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయేనని విద్యార్థులు బిక్కుబిక్కుమంటు కాలం వెళ్ళదీస్తున్నారు. తామ హాస్టల్‌లో ఉండలేమని, పరిస్థితులు బాగాలేవని కొంత మంది విద్యార్థులు తల్లితండ్రులకు చెబుతున్నా ఫలితం లేకుండా పోతుంది.

నాసిరకం భోజనం, అధ్వానంగా మరుగుదొడ్లు

పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఉన్నతధికారులు ఆటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పా టగా సాగుంది. మరుగుదొడ్లు పూర్తిగా అధ్వనంగా ఉండటంతో విద్యార్థులు రోగాల పాల వుతున్నారు. ఎప్పటికప్పుడు మూత్రశాలల, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచక పోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని, ఈ విషయాలు బయటకు చేరవేస్తే ఇబ్బం దులు తప్పవని విద్యార్థులు చెప్పలేక కక్కలేక పోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు కూడా ప్రశ్నిస్తే వారి పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు.

ప్రిన్సిపల్ అశోక్‌బాబు వివరణ

తమ పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నాయి కాని వాటిని పరిష్కరించాలంటే నిధుల కొర త ఉన్నందున సమస్యలకు పరిష్కారం ఆలస్యం జరుగుతుందని, ఒక్కొక్కటి పూర్తిగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు కూడా నాణ్యమైన భోజనం అం దిస్తున్నామని వీలైనంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని తెలిపా రు. త్వరలో కూడా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

చింతమడకలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న హరీష్‌రావు

విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :
సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడకలో మంత్రి హరీష్‌రావు శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో నెమలి వనమును మం త్రి హరీష్‌రావు ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ.10 కోట్లతో నిర్మించిన మహాత్మాజ్యోతి బాపూలే బీసీ గురుకుల బాలికల విద్యాలయాన్ని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. బిఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి వేలాది గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. చింతమడకలో విద్యార్థులకు అన్ని రకాల సౌక ర్యాలతో మంచి విద్యాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. విద్యార్థులంతా మంచిగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాల న్నారు. అలాగే రావురూకుల గ్రామంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారం భించారు. అయా కార్యక్రమాలలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పలు కుల సంఘాల భవనాలకు రూ.68 లక్షల నిధులు మంజూరు

సిద్దిపేట నియోజకవర్గంలోని పలు కుల సంఘాల భవనల నిర్మాణాలకు రూ.68 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపా రు. ఈ మేరకు తన క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాలను అయా కుల సంఘాల ప్రతినిధులకు ప్రజాప్రతిని ధులతో కలిసి అందజేశారు.రామునిపట్ల గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు,సికింద్లాపూర్ హనుమాన్ టెంపుల్ షేడ్ నిర్మాణానికి రూ.3లక్షలు, పెద్దకోడూరు రజక సంఘ భవనానికి రూ.10 లక్షలు, రామంచ గౌడ సంఘంకు రూ.10 లక్షలు,అనంతసాగర్ రెడ్డి సంఘంకు రూ.10 లక్షలు, ఇబ్రహీంనగర్ యాదవ సంఘకు రూ.10 లక్షలు,గోనెపల్లి గౌడ సంఘ భవన నిర్మాణంకు రూ. 10 లక్షలు మంజూరు కాగా మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే సిద్దిపేట పట్టణం లోని రజక సంఘం ఫంక్షన్ హాల్‌కు 12 గుంటల స్థలం, ము స్లిం ఖబరస్థాన్ నిర్మాణానికి 4 ఎకరాలు, వాలి బాల్ అకాడమీ నిర్మాణానికి 1.20 ఎకరం, ఎల్లుపల్లి గౌడ సంఘంగత చెట్ల పెంపకానికి ఒక ఎకరం చొప్పున కేటాయించిన స్థలాల పత్రాల ను సంఘాల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో ప్రవచనములు పారంభం

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజులు పాటు సిద్దిపేట ఉత్సవ కమిటీ అధ్వర్యంలో నిర్వహించే బ్రహ్మశ్రీ డా॥ చాగంటి కోటేశ్వరరావు మానవీయ విలువలకు ప్రేరణ ఇచ్చే ప్రవచనములు శనివారం పండగ వాతావరణంలో ప్రారం భమైనాయి. మూడు రోజుల మానవ విలువలపై ప్రవ చనాలు వినిపించనున్నారు. ప్రవచనలు వినడానికి వచ్చే భక్త లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. కాగా ప్రవచనల కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు.

రూ.14 కోట్లతో కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడ అభివృద్ధి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్30 ప్రభాతవార్త:
అమీన్‌పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రా మాలను 14 కోట్ల రూపాయల నిధులతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. జీవీఆర్ ఎం టర్‌ప్రైజెస్ సౌజన్యంతో రెండు గ్రామాలకు 10 కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడ గ్రామాలలో 7 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేప ట్టిన సీసీ రోడ్లను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణాలకు ధీటుగా శరవేగంగా విస్తరిస్తున్న కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడ గ్రామాల

సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పేదళ్లలో రెండు గ్రామాలు పట్టణాల స్థాయికి చేరుకున్నాయని, నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని కాలనీలు, గల్లీలలో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికీ మిషన్ భగీరథ కనెక్షన్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యం తో పెద్దఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కులాల పేరిట, మతాల పేరుతో సమా జాన్ని విభజించే పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అమలుకు సాధ్యం కాని హామీలు గుప్పి స్తున్న కాంనరగెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తిరిగి కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ పార్మర్ల పరిస్థితు లు ఉత్పన్నమవుతాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తు న్నారని, అవినీతి లేని పారదర్శక పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యకమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామల సర్పంచులు కృష్ణ, నితీశ్ శ్రీకాంత్, ఉప సర్పంచి ఫహీం, జానకి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో మల్లీశ్వర్, పంచాయితీరాజ్ డీఈ సురేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దు

డిజిపి అంజనీకుమార్

సీపీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా నిర్వహిస్తున్న డిజిపి అంజనీకుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : విధి నిర్వహణలో అల సత్వం వహించొద్దని..నూతన టెక్నాలజీని అందిపుచ్చు కొని పారదర్శకంగా విధులు నిర్వహించాలని డిజిపి అంజ నీకుమార్ పోలీసు అధికారులకు సూచించారు. సిద్దిపే ట జిల్లా కేంద్రంలోని పోలీసు కన్వెన్షన్ సెంటన్‌ను. సీపీ కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అయన మాట్లాడారు. కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు సేవలు అందించాల న్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం కూడా మారుతూ విధులు నిర్వహించాలన్నారు. గత 6,7 నెలల నుంచి 600 మంది పోలీసు అధికారులకు పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం నూతన పోలీసు స్టేషన్లకు సబ్ డివిజన్ నిధులు కేటాయించి ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. పోలీసు వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని గత 10,15 యేండ్ల క్రితం ఉన్న పోలీసింగ్ ఇప్పుడు లేదని కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజ లకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 750 పోలీసు స్టేషన్లు ఉన్నాయని ఏ ఒక్క పోలీసు స్టేషన్ లో ఏ చిన్న తప్పు చేసినా మొత్తం పోలీసు శాఖ మీద పడుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని విధులు నిర్వ హించాలని సూచించారు. విధి నిర్వహణలో మిస్ కమ్యూ నికేషన్ ఉండొద్దన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సంబంధిత పోలీసు అధికారులు ప్రతి రోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై ప్రజల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. క్రైమ్ రేట్ తగ్గించేలా ప్రతి ఒక్కరూ ఒక కుటుంబలాగా కలిసి పనిచే యాలన్నారు. సీపీ కార్యాలయం అద్భుతంగా అధునిక టెక్నాలజీతో నిర్మించడం జరిగిందని..పచ్చదనం పరిశుభ్ర త, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందని సీపీ శ్వేత, పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. పోలీసు కన్వెన్షన్ సెంటర్ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిష నల్ డీజీపీ శిఖగోయల్, రాజన్న జోన్ డీఐజీ రమేష్ నాయుడు, సీపీ ఎన్.శ్వేత, అడిషనల్ డీసీపీ శ్రీనివా స్‌రావు, ఎసీపీలు కేతినేని సురేందర్‌రెడ్డి, సతీష్, రమేష్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంగపల్లిలో స్థల పరిశీలన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

పేదలక కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే సిఎం కెసిఆర్ లక్ష్యం

-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ చర్యలు చేపట్టగా, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.4 కోట్ల వ్యయంతో ఆరు హెల్త్ సబ్‌సెంటర్లు నిర్మాణం చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని సంగపల్లితో పాటు వివిధ ప్రాంతాలలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గ్రామీణ వాతావరణం కలిగిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, రాజిరెడ్డిపల్లి, ప్రజ్ఞాపూర్, గజ్వేల్ కోటమైసమ్మ ఆలయ ప్రాంతాలలో ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సంపూర్ణ ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న సర్కార్ గజ్వేల్ పట్టణకేంద్రంలో అధునాతన వసతులతో కూడిన కమ్యూనిటీ ఆసుపత్రిని అందుబాటులోకి తేగా త్వరలోనే సకల వసతులతో కూడిన మరో ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించుకోనున్నట్లు చెప్పారు. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక కృషి ఫలితంగా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో ఆరోగ్య ఉపకేంద్రాలతో పాటు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు రజితగౌడ్, గోపాల్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో వీధి కుక్కల స్వైరవిహారం

వీధుల్లో తిరగాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోవాల్సిందే

మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

చేర్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త చేర్యాల పట్టణంలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒకచోట పెద్దల, చిన్నారులపై వీధికుక్కలు దాడులు చేస్తున్నాయి. వీధుల్లో పెద్దలు, పిల్లలు తిరగాలంటే అరచేతిలో ప్రాణం పెట్టుకుని తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక గాంధీ సెంటర్ వద్ద ఓబాలుడిపై వీధి కుక్కలు దాడి చేయడానికి ప్రయత్నించడంతో భయంతో రోడ్డుపై పరుగె త్తుతున్న బాలుడు అటుగా వస్తున్న బస్సుకుతాకి కింద పడిపోయాడు. బస్ డ్రైవర్ గమనించి బస్సును నిలిపివేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

వీధి కుక్కలపై చర్యలు చేపట్టాలని కమీసనర్‌కు వినతి పత్రం

చేర్యాల పట్టణంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తూ దాడులకు పాల్పడుతున్నాయని మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా విచ్చలవిడిగా విహారం చేస్తున్నాయని వాటిపై చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికులు శివగారి అంజయ్య, చింతల పర్శరాములు, పచ్చిమడ్ల సాయి, యాట బిక్షపతి, దేవర చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం గుండాలపై చర్యలు తీసుకోవాలి

-బిజెపి మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి

రాస్తారోకో నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

అక్కన్నపేట, సెప్టెంబరు30, ప్రభాతవార్త కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇంటి ముందు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,అలజడి సృష్టించిన ఎంఐఎం గుండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి డిమాండ్ చేశారు.శనివారం రోజున ఈ విషయాన్ని నిరసిస్తూ అక్కన్నపేట మండల కేంద్రంలో తమ పార్టీ నాయకులతో కలసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ సారి ఇలాంటి కార్యక్రమాలు పునరావృతం కావడం ప్రభుత్వం,పోలీసుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం,పోలీసులు వెంటనే స్పందించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు,మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,నాయకులు భూక్య సుధాకర్,శ్రీనివాస్,రాంప్రసాద్,సంపత్,గణేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కుందన్‌వానిపల్లిలో టిజిబి మిని బ్యాంక్

మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజరు

హుస్నాబాద్,సెప్టెంబరు30,ప్రభాతవార్త హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం కుందన్‌వానిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మిని బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం జరింగిందని హుస్నాబాద్ బ్రాంచ్ మేనేజర్ మహ్మద్ బాబా వాహెబ్ తెలిపారు.శనివారం రోజున మిని బ్యాంక్‌ను గ్రామ సర్పంచ్ అన్నాడి దినేష్‌రెడ్డితో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరియోగ దారులు ఈ కేంద్రం ద్వార ముద్రలోన్‌లు తీసుకోవడం,ఇన్సూరెన్స్‌ను రెన్యూవల్,క్లేమ్ చేసుకోవడం తమ అకౌంట్‌ల లావా దేవీలను చేసుకోవచ్చని ఈ బ్యాంక్ ద్వార ప్రజలకు రవాణా భారం తగ్గడంతో పాటు సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఇంచార్జ్ శివ,మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి : సర్పంచ్

మర్కుక్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ మాధవి రాజిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం నర్సన్నపేట కూడవెళ్ళి వాగులో వార్డు సభ్యులు, మత్స్య శాఖ అధికారులు, ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి సుమారు 30వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, సత్యనారాయణ, మహేష్, ప్రశాంత్, నర్సింలు, అర్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసులలో రాజీ కుదుర్చుకొని న్యాయం పొందాలి : అనిత

నర్సాపూర్, సెప్టెంబర్ 30.ప్రభాతవార్త: మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వార సంబందిత కేసుల విషయాల్లో తక్షణమే రాజీ కుదుర్చుకోని న్యాయం పొందవచ్చని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్‌జడ్జి న్యాయమూరి కె.అనిత పేర్కొన్నారు.శనివారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు ఇందులో పిఎల్‌సి కేసులో తక్షణ పరిష్కారం క్రింద 3 కేసులను మండల్ లీగల్ సర్వీస్ కమిటీ బెంచ్ ద్వార పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్‌జడ్జి న్యాయమూరి కె.అనిత మాట్లాడుతూ మండల్ లీగల్ సర్వీస్ బెంచ్ ద్వార ఇరు వర్గాలు తగాదా పడి మండల్ లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయించగా పలు విషయాలను పరిశీలించి ఒక్క లక్ష యాభై వేల రూపాయిలు నగదును ఇప్పించి పరిష్కరించడం జరిగిందన్నారు.అదేవిదంగా కారులోన్స్ ద్వార ఇబ్బంది పడుతున్నటువంటి పిఎల్‌సి కేసుకు సంబందించి విషయమై వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారపిఎల్‌సి కేసును పరిశీలించడం జరిగింది. కాగా వివిద గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రజలకు వివద చట్టాల పైన న్యాయవిజ్ఞానం కల్గిస్తూ ప్రసంగించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్. ఇన్సురెన్స్ లేనటువంటి వ్యక్తులకు చిన్న పిల్లలకు వాహనాలు నడుపుటకు ఇవ్వవద్దని సూచించారు. దీని ద్వార ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ప్రమాదాలకు కారకులైన వారికి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్ లేక పోవడంతో చట్టబద్దంగా వారికి రావాల్సిన నష్ట పరిహారం పొందలేక పోతున్నారని అన్నారు. అదేవిదంగా వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్ లేనటువంటి వ్యక్తులు చట్టవిరుద్దంగా వాహనాలు నడిపితే ,మధ్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమం లోలీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి,న్యాయవాది రాజునాయక్, కోర్టు సూపరిండెంట్ జంగా శ్రీనివాస్,లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ వివిద గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వార కేసులను పరిష్కరిస్తున్న మండల్ లీగల్‌సర్వీస్ కమిటీ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి

సమావేశంలో మాట్లాడుతున్న హై కోర్టు న్యాయమూర్తి సామ్ కోషి

అవగాహన లోపం మూలంగానే సైబర్ నేరాలు

హై కోర్టు జడ్జి సామ్ కోషి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : సైబర్ నేరగాళ్లు యువకులు, సామాన్యులను టార్గెట్ చేస్తూ నేరగాళ్లు, డ్రగ్ మాఫియా రెచ్చిపోతున్నారని..ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని..అవగాహన లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి సామ్‌కోషీ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో శనివారం జరిగిన లీగల్ అండ్ డ్రగ్ అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ల వలన ఆస్తి నష్టం, పరువు నష్టం జరుగుతుందన్నారు. అనవసర మెసేజ్‌లకు స్పందించకుండా ఉండటమే మంచిదన్నారు. ఇంటర్‌నెట్‌లు తక్కువగా ఉపయోగించుకోవాలన్నారు. హైదారాబాద్, బెంగుళూర్, ముంబాయి లాంటి మహా నగరాల్లోనే కాకుండా పట్టణాల్లో యువత గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. యువత చెడు దారులు తొక్క కుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. చదువు మధ్యలో మానేసిన యువత మత్తు పదార్థాలు ఎక్కువగా తీసుకుంటున్నారని ఇలాంటి వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అవగాహన కల్పించి వారిని మత్తు నుంచి విముక్తి చేయాలన్నారు. అథారిటీ మెంబర్ కార్యదర్శి గోవర్ ్ధన్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన న్యాయవాదులను, పోలీసు సిబ్బందిని సన్మానించారు. సమావేశంలో జిల్లా న్యాయమూర్తి డాక్టర్ రఘురాం, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ ఎన్.శ్వేత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిసిల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలి

-అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎమ్మెల్యేపై వంద నామినేషన్లు వేస్తాం

మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

హుస్నాబాద్,సెప్టెంబరు30,ప్రభాతవార్త బిసిల పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో బిసి భవన్‌లతో పాటు ఫంక్షన్‌హాల్లు,బిసి స్టడీ సెంటర్లు,మండల కేంద్రంలో 5ఎకరాల భూమితో పాటు 5కోట్లు నిధులు కేటాయించాలని పలుమార్లు బిసి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దృష్టికి తీసుకెల్లినా పట్టించుకోవడం లేదని,ఎస్టి సామాజిక వర్గాలకు చెందిన వారికి భంజారా భవన్ 2కోట్లతో నిర్మించడం,మైనారటీలకు ఎకరం భూమిలో భవనం నిర్మాణాలు చేపడుతుండగా ఎస్సిలకు ఇది వరకే కమ్యూనిటీ హాల్లు ఇచ్చారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బిసి ఉపకులాలలను కలుపుకుంటే 1లక్ష 60వేల మంది జనాభా ఉన్నారని తామే పాపం చేశామని తమకు భవనాలు మంజూరు చేయరని ప్రశ్నించారు.తమ డిమాండ్లను ఎమ్మెల్యే ,ప్రభుత్వం నెరవేర్చకుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై బిసి సంఘం ఆధ్వర్యంలో 100నామినేషన్‌లు వేసి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వడ్డెపల్లి మల్లేశం,వరియోగుల సుదర్శనస్వామి, ఐలయ్య, సుక్క,సంఘం మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, వరియోగుల అనంతస్వామి, రాజేందర్, రాంప్రసాద్,కనుకయ్య, శ్రీనివాస్,ఈశ్వర్ పాల్గొన్నారు.

పాతూరులో పౌరహక్కుల దినోత్సవం

మర్కుక్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని పాతూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ అరుణ నర్సింలు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు హాజరై పౌర హక్కులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సివస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు

బిఆర్ఎస్ హయాంలో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి

జోగిపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. శనివారంనాడు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కోసం రాజకీయాలను పక్కనబెట్టి అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో బృహత్తర పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచు కవితాబాల్‌సింగ్, ఎంపిపి బాలయ్య, ఎంపిపి ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాల పార్టీలకు మాదిగలు బానిసలు కాదు

అభినందనాలు తెలుపుతున్నా నాయకులు

దుబ్బాక, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: అగ్రకులాల పార్టీలకు మాదిగలు బానిసలు కాదు అని మహానీయుల వారసులం దుబ్బాక నియోజకవర్గ మాదిగ రాజకీయ చైతన్య వేదిక నిర్వహకులు గుర్రాల శ్రీనివాస్ పర్శరాములు తడకపల్లి ధశరద్ కుమార్, కాకి కొండల్, కాకి గణేష్, బండమీది మల్లయ్యలు శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని దుబ్బాక నియోజకవర్గమాదిగ రీజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ అమరావీరులా స్తూపంనికి నీవాళ్లు ఆర్పించి అక్కడి నుండి పాద యంత్రగా ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్ వరకు వేల్లి సమావేశం నిర్వహించుకున్నారు. జాతీ నిష్పత్తి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలో ఎమ్మెల్యే, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పిటీసీలు, నామినేట్ పదవులులో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ.... ఏండ్ల తరబడి దొమ్మాట, దుబ్బాక నియోజకవర్గంలో అగ్రకులాలు పాలిస్తున్నారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మాదిగలకు అన్ని పార్టీలలో ఎందుకు ప్రధాన్యత కల్పించాలేదు అని ప్రశ్నించారు. మాదిగ బహుజన బిడ్డలారా ఆత్మగౌరవమే ఆయుధంగా మల్చుకుని మన ఓటు మనమే వేసుకుందా అని అన్నారు. ఎస్సీ రిజర్వేన్‌లో ఎబిసిడి వర్గీకరించి ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలనీ పార్లమెంట్‌లో బిజెపి ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో మాదిగలకు దళిత బంధు, గృహ లక్ష్మి పథకాలను అమలుకు ప్రభుత్వాలు కృషి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రాజకీయ పార్టీలలో మాదిగలను గుర్తించి తగిన అవకాశాలు కల్పించాలని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటాని గ్రహించ్చి సిఎం కేసిఆర్ వర్గీకరణ బిల్లు అంసెబ్లిలో ఏకగ్రీవంగా తీర్మానిచ్చి బిజెపి ప్రభుత్వానికి పంపితే దానిని రాష్ట్ర మంత్రి కొప్పుల ఐశ్వర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కరపత్రం విడుదలు చేయడం జరిగింది. ఇట్టి చర్యను మాదిగ రాజకీయ చైతన్య వేదిక పూర్తిగా కడీస్తున్నామన్నారు. మంత్రి పదవి నుండి కొప్పులను తొలగించాలని డిమాండ్ చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి మండలంలో మాదిగ రాజకీయ చైతన్య వేదిక సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ చైతన్య వేదిక నాయకులు గుర్రాల శ్రీనివాస్, డప్పు శివరాజ్యం, దుబ్బాక కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య, రామేశ్వరం పల్లి సర్పంచ్ పల్లె సుగుణ సుదర్శన్, లింగాలగల్ల పర్శారాములు, చెక్కపల్లి పద్మయ్య, ఇస్తారిగల్ల ఎల్లం, ధర్మారం కుమార్, దశరథ్ కుమార్, చౌదర్‌పల్లి పర్శారాములు, చింతల ప్రభాకర్, ముక్క పల్లి శ్రీనివాస్, దొమ్మట భూపాల్, సిద్దిని రాజమల్లు, దుబ్బ మహేష్, ధర్మారం మల్లయ్య, రాజశేకర్, మరాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-మండల్ లీగల్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్

హుస్నాబాద్,సెప్టెంబరు30,ప్రభాతవార్త విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ మండల్ లీగల్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్ అన్నారు.శనివారం రోజున మండలంలోని పోతారం (ఎస్)లో మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా అమ్మాయిలు తమ హక్కులు తమకై ఉన్న చట్టాలను తెలుసుకోవాలన్నారు.నిత్యం తమకు కోర్టులో ఎదురౌతున్న సమస్యలు కేసులతో పాటు మహిళా పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీటీమ్ గురించి విద్యార్థులకు సూచించారు.మహిళలు,విద్యార్థునులు ఎలాంటి సమస్య వచ్చినా 1930 షీటీమ్ నంబర్‌కు సంప్రదిస్తే తక్షణ సహాయం పొందవచ్చన్నారు. తనంరతం సమాచార హక్కు చట్టంతో పాటు విద్యా హక్కు చట్టం,మానవ హక్కులు,భారత రాజ్యంగం గురించి వారికి వివరించారు.అనంరతం విద్యార్థులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు.అనంతరం విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ,న్యాయవాది దీకొండ ప్రవీణ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్‌లో వేస్ట్ టూ వండర్ పోటీ

హుస్నాబాద్, సెప్టెంబరు30,ప్రభాతవార్త హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరషత్ కార్యాలయంలో శనివారం రోజున వెస్ట్ టూ వండర్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు 46 మంది పనికి రాని సామాగ్రిని వాడుకునే వస్తులుగా మార్చి పోటీలకు తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులలో ప్రతిభ చూపిన చందుకు మొదటి బహుమతిగా రూ 3వేలు,రెండవ బహుమతిగా వైష్ణవి 2వేలు,మూడో బహుమతి యశ్వంత్ 1వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతి అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యతను పెంచుకోవడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన కలగిఉండాలన్నారు.రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కమిషనర్ రాజశేఖర్,కౌన్సిలర్ గోవిందరవి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డితో పాటు పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం,సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం,కృష్ణవేణి ట్యాలెంట్,సివి రామన్,నవ భారత్,ఆల్ఫోర్స్ పాఠశాలల విద్యార్థులతో పాటు శానిటరీ ఇన్స్ పెక్టర్ ఎల్లం,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్

ఉద్యానవన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్

స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీరజ ప్రభాకర్

ములుగు, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆహార భద్రతను మెరుగుపర్చడం కోసం జీవితకాలం అంకితభావంతో పనిచేసిన మహనీయుడు దివంగతులైన వ్యవసాయ శాస్త్రవేత్త భారతదేశ హరిత విప్లవ పితామహుడు పద్మభూషణ్ డాక్టర్ స్వామినాథన్ అని ఉద్యానవన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్ పేర్కొన్నారు. ఇటీవల మరణించిన భారత వ్యవసాయ శాస్త్రవేత్త పద్మభూషణ్ డాక్టర్ స్వామినాథన్ సంతాప సభను మండలకేంద్రమైన ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తూ 1943 నాటి బెంగాల్ కరువు, రెండో ప్రపంచ యుద్ధంలో వచ్చిన ఆహార కొరతను చూసిన ఆయన ఇంజనీరింగ్ వైద్య వృత్తిపై కాకుండా వ్యవసాయ రంగాన్ని ఎంచుకున్న ఘనత ఆయనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు డాక్టర్ భగవాన్, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ విజయ, డాక్టర్ నటరాజ్ శ్రీనివాసన్, డాక్టర్ రాజశేఖర్, నాగేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో ఈ-పంచాయతీ ప్రాజెక్టు మేనేజర్లకు, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్, ఉద్యోగభద్రత కల్పించాలని సిద్దిపేట జిల్లా ఈ-పంచాయతీ ప్రాజెక్టు మేనేజర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం జిల్లా పంచాయతీ అధికారిణి దేవకిదేవి, జిల్లా పరిషత్ సిఈఓ రమేష్‌లకు కంప్యూటర్ ఆపరేటర్లతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 సంవత్సరాలుగా 33 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే పేస్కేల్ అమలుచేయాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు 1619 మంది విధులు నిర్వహిస్తున్నారని, వారికి ప్రస్తుతం గ్రామపంచాయతీల నుండి రొటేషన్ పద్ధతిలో వేతనాలు అందుతున్నాయని, ఈ విధానంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని, వీరికి కూడా పేస్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆపరేటర్ల

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

బెజ్జంకి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని శనివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను యువకులు శాలువాతో సత్కరించారు. అయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, దారం తిరుపతిరెడ్డి, కచ్చు రాజయ్య, చెలుకల తిరుపతిరెడ్డి, బిగ్గుల్ల మోహన్, ఎలుక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.పద్మ

వంటావార్పు నిర్వహించి రోడ్డుపై సహపంక్తి భోజనం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.పద్మ డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు ఎంపిడిఓ కార్యాలయం అవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శనివారం రోడ్డుపై వంటావార్పు నిర్వహించి అక్కడే సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎం.పద్మ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయబద్దమైందన వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. పిఎఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యంతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు లక్ష్మీ, కళావతి, అరుణ,అంజమ్మ, రాజవ్వ,సరళ, కలవ్వ తదితరులు పాల్గొన్నారు.

మెకాళ్లపై నిలబడి ఆశా కార్యకర్తల నిరసన

ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు ఎంపిడిఓ కార్యాలయం అవరణలో చేపట్టిన సమ్మె శనివారంతో 6వ రోజుకు చేరుకోవడంతో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకురాలు చల్లారపు నీరజ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మీ,బాలమణి, విజయలక్ష్మీ, లలిత, కవిత, సంతోష, విజయపద్మ, సంరక్ష, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా పండగులను జరుపుకుంటారు : ఇమాన్

వేలం పాటలో వినాయకుడి లడ్డు దక్కించుకున్న ఎం.డి.ఇమామ్

సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :
సిద్ధిపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో వినాయకుడి లడ్డు వేలం పాటలో కుల మతాలకు అతీతంగా సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు శుక్రవారం రాత్రి దక్కించుకున్నారు. బాలగణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో అయన లడ్డును రూ.5 వేలకు వేలం పాడి దక్కించుకున్నారు. వార్డు ప్రజల సహకారంతో లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సిద్ధిపేట పట్టణ ప్రజలు కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్, పల్లె నిశాంత్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:
పంట రుణాలు పొందిన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసిని చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. శనివారం మండల పరిధి రుద్రారంలో రైతులకు పంట రుణాల పునరుద్ధరణ, ఈ కేవైసిపై అవగాహన కల్పించారు. సర్పంచి లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

విగ్నేశ్వరుడికి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

గుమ్మడిదల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ఃి
గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలో శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడికి 11 రోజులు ఘనంగా పూజలు నిర్వహించుకొని 12వ రోజు గ్రామ పురవీధులో ఘనంగా అంగరంగ వైభవంగా శోభాయాత్రను నిర్వహించి నిమర్జన కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న గుమ్మడిదల జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, బిజెపి నాయకులు ఉదయ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, స్థానిక వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, రాము, నాయకులు కొండల్‌రెడ్డి, యాదగిరి, యువ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కర్ణకర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి, సందీప్ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు నవీన్‌సాగర్, బాబు, జహంగీర్, భాను, గణేష్, శ్రీకాంత్, రమణ అనిల్ సందీప్, విజయ్, ఉదయ్, సాయి, మల్లేష్, అరవింద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుతో కలిసి మహా పాదయాత్రలో పాల్గొన్న కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్

నీలం మధు మహా పాదయాత్రలో కౌన్సిలర్

అమీన్‌పూర్, సెప్టెంబర్30 ప్రభాతవార్త: ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నీలం మధు ముదిరాజ్ చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్ పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. నీలం మధుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని కోరుతూ పటాన్‌చెరు నుండి బీరంగూడ వరకు ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రలో నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. పటాన్‌చెరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అక్కడి నుండి బయలుదేరి పాదయాత్రగా బీరంగూడ గుట్టపైకి చేరుకున్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్ అతని అడుగులో అడుగు కలపడం చర్చనీయాంశమైంది. అంతేగాన పటాన్‌చెరు నుండి బీరంగూడు వరు చేపట్టిన ఈ ర్యాలీలో దారి పొడుగునా మల్లేష్ స్వాగతం పలుకుతున్నటువంటి ప్లెక్సీలను ఏర్పాటు చేయించారు. బహిరంగంగా నీలం మధుతో చేసిన ఈ ప్రయాణం రానున్న ఎన్నికల్లో తన మద్దతు నీలం మధుకు కొనసాగుతుందని అమీన్‌పూర్ ప్రజలకు సంకేతం ఇవ్వడం జరిగింది.

అసైన్డ్ భూమి కలిగిన రైతులకు రుణాలు ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

కొల్చారం, సెప్టెంబర్30 ప్రభాతవార్త: అసైన్డ్ భూమి కలిగిన రైతులకు రుణాలు ఇవ్వాలని కొంగోడ్, జలాల్‌పూర్ గ్రామాల రైతులు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొంగోడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. కొంగోడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కృపాకర్‌రెడ్డి అధ్యక్షతన కొంగోడ్‌లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సంఘంకు సంబంధించిన రెండు సంవత్సరాల కొనుగోలు కమీషన్‌తో పాటు వివిధ వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో అసైన్డ్ భూమి కలిగిన వారికి బ్యాంకర్లు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని సహకార సంఘం చైర్మన్ కృపాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంపల లక్ష్మణ్‌ల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఉన్న మాదిరిగానే రైతులకు మంబోజిపల్లి డీసీసీబీ బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని రైతులు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో సాయిరెడ్డి, కుకునూరి సత్యనారాయణగౌడ్, సభ్యులు మాణయ్య, అంబరీష్, గోపాల్, పండరి, నాయిని శేషగిరి, దుర్గాగౌడ్‌లతో పాటు రైతులు పాల్గొన్నారు.

రంగంపేట సొసైటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 4వ తేదీకి వాయిదా : చైర్మన్

కొల్చారం, సెప్టెంబర్30 ప్రభాతవార్త: రంగంపేట రైతు సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 4వ తేదీ బుధవారానికి వాయిదా వేసినట్లు సొసైటీ చైర్మన్ అరిగె రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట సొసైటీలో విలేకరుల సమావేశంలో చైర్మన్ రమేష్ కుమార్, సీఈవో నవీన్ యాదవ్‌లు మాట్లాడారు. నేడు నిర్వహించాల్సిన సమావేశానికి కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా వేసినట్లు తెలిపారు. తిరిగి 4వ తేదీన బుధవారం సొసైటీ ఆవరణలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సొసైటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

గృహలక్ష్మీ పథకం నిరుపేదలకు వరం

మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

గృహలక్ష్మీ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్30 ప్రభాతవార్త: గృహలక్ష్మీ పథకం నిరుపేదలకు వరం అని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. శనివారం అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో 117 గృమలక్ష్మీ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు 10 వేల చొప్పున ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆర్థికంగా సహాయం చేస్తానని తెలిపారు. లబ్ధిదారులు గృహలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్ కష్ణ, చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, మున్సిపల్ ఆర్‌వో వెంకటరామయ్య, ఏఈ ప్రవీణన, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించాలి

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం

మానవహారం నిర్వహిస్తున్న ఆశావర్కర్లు

కొల్చారం, సెప్టెంబర్30 ప్రభాతవార్త:
ప్రభుత్వం వెంటనే ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లు గత కొద్ది రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని, ఆశావర్కర్లకు పనికి తగిన వేతనం 18 వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలన్నారు. వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు కవిత, నర్సమ్మ, సుశీల, లలిత, నవనీత, కవిత, సబిత, రాములమ్మ, విజయ, నవనీత, చంద్రకళ, రాణి, రాములయ్య, మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నర్సన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

మర్కుక్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో స్థానిక సర్పంచ్ మాధవి రాజిరెడ్డి సౌజన్యంతో మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు వైద్య పరీక్షలు నిర్వహించుకోగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ వైద్యులు డాక్టర్ కృష్ణ, డాక్టర్ మహతి, డాక్టర్ శైలజ, డాక్టర్ చంద్రిక, నర్సు లీల, బాబుగౌడ్, శేఖర్, బాలకృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: తల్లి మందలించిందని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామానికి చెందిన మంగమ్మ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. గత మూడు రోజుల క్రితం రుద్రారంలోని తన తల్లిగారింటికి కుమారులు అనిల్, సురేష్‌లతో కలిసి వచ్చింది. ఇంటర్ పూర్తి చేసిన పెద్ద కుమారుడు అనిల్ (20), ఇంటి వద్దనే ఉంటూ ఖాళీగా తిరుగుతున్నాడు. ఎదైనా పని చేసుకోవాలని తల్లి మందలించడంతో మనస్థాపం చెందిన అనిల్ పట్టణంలోని కస్తూర్బా గాంధి పాఠశాలకు కొద్ది దూరంలో ఉన్న బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆశాల న్యాయమైన డిమాండ్లు తిర్చాల్సిందే

సిఐటీయూ జిల్లా నాయకుడు ప్రవీణ్

మానవహారం చేస్తున్న ఆశా వర్కర్లు

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తిర్చాల్సిందే అని సీఐటీయూ జిల్లా నాయకుడు ప్రవీణ్ డిమాండ్ చేశారు. శనివారం చిన్నశంకరంపేటలో ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. కనీస వేతనం లేకపోవడంతో ఆశా వర్కర్లు నానాపాట్లు పడుతున్నారని, ప్రభుత్వం స్పందిచి వారికి న్యాయం చేయకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను చేపడుతామన్నారు. అనంతరం మెదక్-చేగుంట రహదారిపై మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు దేవమ్మ తదితరులు ఉన్నారు.

బైండోవర్ ఉల్లంఘించినందుకు వ్యక్తికి లక్ష రుపాయల జరిమాన

లక్ష రుపాయల రషిదును తహసీల్దార్‌ను అందచేస్తున్న హరీష్

రామాయంపేట, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:
రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో గతంలో వివిధ కేసుల్లో ఉండి మంచి ప్రవర్తన కారణంగా బైండోవరై తిరిగి ఒక కేసులో ప్రమేయం ఉండటంతో అతనికి లక్ష రుపాయలు జరిమాన విధించినట్లు స్థానిక ఎస్ఐ రంజిత్ కుమార్‌తెలిపారు. వివరాల్లోకి వెళితే రామాయంపేట మండలంలోని దామర చేరువు గ్రామానికి చెందిన తిగుళ్ల హరిష్ అనే వ్యక్తి యొక్క ప్రమేయం పలు కేసుల్లో ఉండటం వల్ల ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో అతన్ని రామాయంపేట మండలం తహసీల్దార్ ముందు మంచి ప్రవర్తన కలిగి ఉన్నందుకు బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. కాని ఈ నెల మళ్లి మరోక కేసులో అతని యొక్క ప్రమేయం ఉండటం వల్ల రామాయంపేట తహసీల్దార్ అతను మళ్లి కేసులో ఇన్వాల్వ్ అయినందున తగిన కారణం తెలియచేయాలని, లేనిచో బైండోవర్ అర్డర్ ప్రకారం లక్ష రుపాయలు జరిమాన కట్టాలని షోకాజ్ నోటిసు జారి చేశారు. దీంతో హరిష్ తన తప్పును ఒప్పుకుంటు లక్ష రుపాయల జరిమాన కట్టి ఆ రశీదును తహసీల్దార్‌కు ఇచ్చారు.

శ్రీ సంతోషిమాత దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు

శ్రీ సంతోషిమాత దేవాలయంలో హుండీ అదాయం లెక్కిస్తున్న దృశ్యం

సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: సిద్ధిపేట పట్టణం పటేల్ పూర వీధిలో గల శ్రీ సంతోషిమాత దేవాలయం 57 రోజుల హుండీ అదాయాన్ని శనివారం అలయ అవరణలో లెక్కించారు. 57 రోజుల హుండీ అదాయం లెక్కింపులో రూ. 2,20,347 అదాయం వచ్చింది. భక్తులు హుండీలో సమర్పించిన వెండి, బంగారు వస్తువుల మిశ్రమాలను తిరగి హుండీలోనే పెట్టారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ, ధర్మకర్తలు గాదగోని సత్యంగౌడ్, చకిలం అమర్‌నాథ్, కామని ప్రభాకర్,కొమురవెల్లి కళ్యాణి, గరిపల్లి సువర్ణ, ఎక్స్ అఫిషియో సభ్యులు శాకం మధుసూదన్‌శర్మ, అలయ పూజారి పి.రామకృష్ణ,సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోలులో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

జోగిపేట,సెప్టెంబర్30, ప్రభాతవార్త: ఆందోలులో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ శనివారం పర్యటించి పలు పనులకు శంఖుస్థాపనలుచేశారు. జిల్లా పరిషత్ చైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డితో కలిసి పలు పనులు ప్రారంభించారు. మండల పరిధి లోని అన్నాసాగర్‌లో రూ.20లక్షలతో నిర్మాణం చేయనున్న ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంఖుస్థాపన చేశారు. ఎర్రారం గ్రామంలో రూ.45లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. అలాగే నాదులాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించటంతోపాటు పల్లె దవాఖానాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి ఎంపిపి బాలయ్య, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, డిసిసిబి మాజీ వైస్‌ఛైర్మెన్ పి.జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి,రేణుకాఎల్లమ్మ ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ లింగాగౌడ్, ఎర్రారం సర్పంచు ప్రవీన్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు అనిల్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు చాపల వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రారంలో సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చంటిక్రాంతికిరన్, జిల్లాపరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి

పల్లా రాజేశ్వర్‌రావుకు మల్లికార్జున స్వామి చిత్ర పటాన్ని అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అయన స్వగృహంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ మల్లికార్జునస్వామి చిత్రపటాన్ని, ప్రసాదం అందిచారు. కొమురవెల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి అంబేద్కర్ భవనం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య,అలయ మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులుగౌడ్, ఏర్పుల మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులుగౌడ్, ఉప సర్పంచ్ కొండ శ్రీధర్, గొల్లపల్లి అంజనేయులు, కాపర్తి మల్లికార్జున్, సార్ల సురేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హైదారాబాద్‌కు తరలివెళ్లిన అర్యవైశ్యులు

హైదారాబాద్‌కు తరలివెళ్తున్న అర్యవైశ్యులు

కొమురవెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : హైదారాబాద్ ధర్నా చౌక్‌లో శనివారం నిర్వహించిన అర్యవైశ్య కార్పోరేషన్ సాధన దీక్షలో భాగంగా అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో ధర్నాలో పాల్గొనడానికి కొమురవెల్లి మండల అర్యవైశ్య సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో అర్యవైశ్య సంఘం అధ్యక్షులు శంకర్ లింగం, మండల అధ్యక్షులు మాంకాల నగేష్, అంబటిపల్లి బుచ్చి లింగం, మహంకాళి నాగయ్య, రాయకండి సత్యనారాయణ, నరేష్, అశోక్, రాజు, అంజనేయులు, యూత్ అధ్యక్షులు మాంకాల రవి, అంబటిపల్లి నాగరాజు, ఉప్పత వంశీ, సంతోష్, ఈశ్వర్, వివిధ గ్రామాల అర్యవైశ్యులు తరలివెళ్లారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

పెద్దశంకరంపేట, సెప్టెంబర్30 ప్రభాతవార్త:
విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి అన్నారు. పెద్దశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవనీష్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో వసతులు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షనతో చదివి ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సమయపాలన, కార్యదీక్షత వంటి మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు. అనంతరం విద్యార్థుల సాస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎలక్షన్స్‌పై అవగాహన కార్యక్రమం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్30 ప్రభాతవార్త:
మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం విద్యార్థులకు ఎలక్షన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతి రోజు పాఠశాల, కళాశాల ప్రార్థన కార్యక్రమంలో ఇంపార్టెన్స్ ఆఫన ఎలక్షన్స్‌పై విద్యార్థులచే కొన్ని అంశాలను చెప్పిస్తున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులందరికీ రాబోవు ఎలక్షన్స్‌లో ఎటువంటి నాయకుడిని ఎన్నుకోవాలి, ఎటువంటి నాయకునికి ఓటు వేయాలు అనేటటువంటి అవగాహన కల్పించడం జరుగుతుందని పాఠశాల, కళాశాల ప్రధానాచార్యులు వరలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే

ముత్యాలు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మర్కుక్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): కొత్తపల్లి సర్పంచ్ మన్నె రంగమ్మ వియ్యంకుడు రాకె ముత్యాలు మృతిచెందడం చాలా బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శనివారం మర్కుక్ మండల పరిధిలోని చేబర్తిలో రాకే ముత్యాలు కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట కొత్తపల్లి సర్పంచ్ మన్నె రంగమ్మ ఆంజనేయు లు, ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు కృష్ణగౌడ్, నరేష్‌గౌడ్, స్వామి, ఆనంద్, శివులు, బాలరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల డివిజన్ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక

పాండురంగ స్వామి ఆలయంలో బోర్లు దండాలు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడి టీచర్లు

వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

కంది, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: గత 20 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన సమ్మెలో పాల్గొంటున్న అంగన్‌వాడి ఉద్యోగులు శనివారం వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కందిలోని పాండురంగ స్వామి ఆలయంలో అంగన్‌వాడి ఉద్యోగుల పూజా కార్యక్రమాలు నిర్వహించి బోర్లు దండాలు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఉద్యోగులు జమున, నాగరాణి, వజ్రమాల, రజియా, యం కవితలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

2న రాష్ట్ర వంజరరి సంఘం సమావేశం

పాపన్నపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం సర్వసభ్య సమావేశాన్ని అక్టోబరు 2వ తారీఖున హైద్రాబాద్‌లోని తార్నాక భవనంలో నిర్వహిస్తున్నట్లు వంజరి సంఘం కార్యవర్గ సభ్యులు సాల్వేరు దేవిక పేర్కొన్నారు. 2న ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వంజరి కులస్థుల పెద్ద సంఖ్యలో హాజరు కావాలని రాష్ట్ర వంజర సంఘం అధ్యక్షులు కాలేరు నరేష్, ప్రధాన కార్యదర్శి కొండల్, కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, కార్యవర్గ సభ్యులు సాలఱు దేవికలు సూచించారు.

నాగ్సాన్‌పల్లి పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

నాగ్సాన్‌పల్లి పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి

పాపన్నపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: బాలికలు తమపై జరిగే వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే చైల్డ్ హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని జిల్లా న్యాయమూర్తుఱ శ్రీమతి రిటలాల్ చంద్, శ్రీమతి కల్పనలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు రిటలాల్ చందర్, కల్పనలు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు సైబర నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు. బాలికలు వేదింపులకు గురైతే వెంటనే 1098కు, సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, షీ టీం బృందం, భరోసా టీం బృందం, ఆర్బిట్ ఎన్జీవో సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్‌కుమార్, నర్సింలు, బాలరాజు, బాలసర్వయ్య, బాబర్, రేఖ పాల్గొన్నారు.

వసతి గృహం భవనాన్ని త్వరలో ప్రారంభిస్తాం : డీఈఓ



నూతనంగా నిర్మించిన వసతి గృహం భవనాన్ని పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్లు

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని మోర్గి మోడల్ స్కూల్ వద్ద కొత్తగా నిర్మించిన వసతి గృహ భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని డిఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గ్రామంలో నిర్మించిన భవనాన్ని డిఈఓ ప్రత్యేకంగా పరిశీలించారు. శనివారం డిఈఓ వెంకటేశ్వర్లు భవాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రముఖులను సన్మానించి పులిమామిడి రాజు

సదాశివపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి నాయకుల సమావేశానికి హాజరైన పార్లమెంట్ ఇంచార్జి కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే అభయ్ పాటిల్, మెదక్ పార్లమెంట్ ప్రభారీ జయశ్రీలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సత్కరించారు. జిల్లాలో పార్టీ పరిస్థితిపై నాయకులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం నరేందర్‌రెడ్డి, బిజువైఎం సంగారెడ్డి మోర్చా అధ్యక్షులు పురుమాండ్ల పవన్, ప్రధాన కార్యదర్శి రాకేష్, బిజెపి నాయకులు నక్కల శ్రీనివాస్, పిట్లల రమేష్, తిర్మల్, రామకృష్ణ, కంది మల్లేష్, పిఎంఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్, సోమ శంకర్, తాలెల్మా రాము, మహేష్, అనిల్ గుణాకర్, వెంకట్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుకు కేంద్రం ఏర్పాటు చేయాలి

-రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుల సంగ్‌శెట్టి

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యఓఉలు గడ్డి సంగ్‌శెట్టి డిమాండ్ చేశారు. శనివారం సంగ్‌శెట్టి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలో ఆదార్ నమోదు కేంద్రం లేకపోవడంతో మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆధార్ నమోదు కేంద్రం కొరకు నారాయణఖేడ్ పట్టణానికి వ్యయప్రయాసాలకు ఓర్చి వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందని, అందుకు నాగల్‌గిద్ద లో కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సూచించారు.

హెచ్డీఎఫ్‌సీ భాగస్వామ్యంతో నిర్మల్ మెటీరియల్ రికవర్ ఫెసిలిటీ ప్రారంభం

హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ఇఎస్ఆర్ఇ గ్రీన్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సర్వీస్ ప్రొవైడర్) భాగస్వామ్యంతో నిర్మల్ మునిసిపల్ కౌన్సిల్ నిర్మల్లో మెటీరియల్ రికవర్ ఫెసిలిటీని ప్రారంభించింది. మెటీరియల్ రికవరీ ఫెసిలిటీని మునిసిపల్ కౌన్సిల్ హెచ్డీఎఫ్‌సీ బ్యాం క్ మరియు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఇతర జిల్లా అధికారులు, జిల్లాధికారి వరుణ్‌రెడ్డి,ఐశ్రీశ్రీస్ సమక్షంలో ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్రదేవాదాయ ఖాఖ చట్టం మరియు అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

దళితులను ధనవంతులుగా చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం: ఎమ్మెల్యే

నారాయణఖేడ్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: దళితులను ధనవంతులుగా చేయడమే మన ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రెండవ విడత దళిత బంధు పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా నారాయణఖేడ్‌లో దళితబందు పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రతి దళిత కుటుంబానికి మన ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.10 లక్షలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు.

ప్రతి దళిత బంధు లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్రన ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ నర్తోం అన్నారు. శని వారం నారాయణఖేడ్‌లోఏర్పాటు చేసిన దళిత బందు పథకంపై రైతులకు ఏర్పా టు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బిడ్డల కొరకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు మంజూరు చేసి ఇంటికి పెద్దన్నలగా ఆదుకుంటున్నారన్నారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూని ట్లలో పట్టుదలతో ముందుకు సాగి లాభాలు పొందాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్సీ కార్పోరేషన్ అధికారి, పశు సంవర్ధక శాక డైరెక్టరు సతీష్, హార్టికల్చర్ ఏ.డీ. జిల్లా పరిశ్రమల అధికారి లక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ రుబీనా నజీబ్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీడీఓ లు, దళిత బంధు లబ్ధిదారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న ఘనపూర్ ఆనకట్ట

పాపన్నపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: ఘనాపూర్ ఆనకట్ట పొంగిపొర్లుతోంది. ఎగువన కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున వరద సింగూరు ప్రాజెక్టులోకి చేరుకోవడంతో ప్రాజెక్టు నిండుకుని పొంగిపొర్లుతూ ఘనాపూర్ ఆనకట్టలైపు పరవళ్లతో పరుగులు తీస్తోంది. ఘనాపూర్ ఆనకట్ట సైతం నిండుకోవడంతో13వేల క్యూసెక్కుల మేర ప్రవహిస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. వరద నీరు ఏడుపాలయ వనదుర్గా భవాని ఆలయం ముందు నుంచి ప్రవహిస్తుండటంతో ముందుస్తు చర్యలో భాగంగా శనివారం ఉదయం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయాన్ని మూసివేసినట్లు, అమ్మవారిని రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారిని రాజగోపురంలోని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవాలని ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఒ మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు.

గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులుగా అఖిల్ రాథోడ్

గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులుగా అఖిల్ రాథోడ్‌కు నియామకపత్రం అందచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

ఝరాసంగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: గిరిజన శక్తి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మండలంలోని వనంపల్లి తండాకు చెందిన అఖిల్ రాథోడ్‌ను శనివారం నియమించారు. అఖిల్ రాథోడ్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ఫీప్ కో-ఆర్డినేటర్ రమేష్ రాథో డ్‌లు నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతం పోరాడుతానని అఖిల్ రాథోడ్ పేర్కొన్నారు. గిరిజన శక్తి సిదాంతాలు ప్రతి గిరిజనుడికి తెలిసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి తండాలో గిరిజన శక్తి కమిటీలను నియమిస్తామన్నారు. గిరిజన విద్యార్థి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని అఖిల్ రాథోడ్ పేర్కొన్నారు.

కిచ్చనపల్లి ఆలయానికి రూ.95లక్షల టిటిడి నిధులు మంజూరు

జోగిపేట మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ గంగా జోగినాథ్

టిటిడి మాజీ బోర్డు సభ్యులు మన్నె జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న జోగిపేట మాజీ ఏఎంసి ఛైర్మెన్ గంగా జోగినాథ్

జోగిపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని పురాతన ఆలయమైన శ్రీ లక్ష్మీ వెంకటశ్వరాలయం పునర్నిర్మాణానికి అదనంగా మరో 95 లక్షల నిధులను టిటిడి బోర్డు మంజూరు చేసిందని జోగిపేట మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ గంగా జోగినాథ్‌గుప్త తెలిపారు. శనివారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయం శిథిలావస్థకు చేరిన విషయం గమనించిన భక్తులు మన్‌సాన్‌పల్లి పర్వయ్య కుటుంబకులు గత పదేళ్లక్రితం కామన్ గుడ్ ఫండ్ కింద రూ.25 లక్షలను టిటిడికి చెల్లించగా, దీనికి టిటిడి కోటి రూపాయలను కలిపి రూ.1.25కోట్లను విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో టిటిడి ఇంజీనీరింగ్ విభాగం ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించిందని, అయితే ఆ నిధులు సరిపోక పనులు నిలిచే పరిస్థితి ఏర్పడటంతో మన్‌సాన్‌పల్లి పర్వయ్య కుటుంబీకులు మరో 35లక్షలను అందచేశారని తెలిపారు. అయినప్పటికీ నిధులు సరిపోక రాజగోపురం, ప్రహరీ పనులు నిలిచాయన్నారు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలల క్రితం అప్పటి టిటిడి బోర్డు సభ్యులు జీవన్‌రెడ్డి, టిటిడీ ఎల్‌పిసి మాజీ వైస్ ఛైర్మెన్ వెంకట్‌రెడ్డిలతో కలిసి జిల్లా పరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిల ద్వారా అప్పటి టిటిడి బోర్డు ఛైర్మెన్ వై.వీ. సుబ్బారెడ్డిని కలిసి పరిస్థితి వివరించామని జోగినాథ్‌గుప్త తెలిపారు.అదనంగా మరో రూ.95లక్షలను విడుదల చేస్తామని హామీనిచ్చి, ఆమేరకు నిధులను మంజూఉ చేశారని పేర్కొ న్నారు. కాగా కామన్ గుడ్ ఫండ్ కంద రూ.24లక్షలను ఆలయం తరపున చెల్లిం చాల్సి ఉంటుందని ఆయన వివరించారు. రూ.95లక్షలను మంజూరు చేయటం పట్ల టిటిడి బోర్డు మాజీ ఛైర్మెన్ వై.వీ.సుబ్బారెడ్డి, సహకరించిన మాజీ బోర్డు సభ్యులు జీవన్‌రెడ్డి, మాజీ ఎల్‌పిసి వైస్‌ఛైర్మెన్ వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలతోపాటు ఆలయ నిర్మాణపనులకు సహకరించిన టిటిడి బోర్డు మాజీ సలహాదారుడు కొండల్‌రావుకు ఆయన కృతజ్ఞలు తెలిపారు.

గులాబీ రంగు పురుగు సంకేతాల కోసం పువ్వులు,పత్తికాయలను తనిఖీ చేయండి

ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో పత్తివిత్తిన కొన్ని ప్రారంతాలు గులాబీ రంగు కాయ తొలుచు పురుగల బారిన పడ్డాయి. ముందుగా విత్తిన పత్తిపంట 60,80 రోజుల మధ్య వయస్సు ఉన్నందున పత్తిసాగు చేసే రైతలు గులాబీరంగు కాయతొలుచు పురుగుసమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అందుబాటులో ఉన్న అన్ని నిర్వహణ వ్యూహాలను ఏకీకృతం చేయడం చాలా ముఖ్య. అప్పుడు మాత్రమే ఈ గులాబీ రంగు కాయ తొలుచు పురుగు సమస్యను అంతం చేయగలరు.

లభాన నాయకులను ఠాణాకు తరలించిన దృశ్యం

లభాన నాయకుల ముందస్తు అరెస్టు

కంగ్టి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: ఛలో కామారెడ్డి ఎక్తార్యాలీ పేరిట శనివారం కామారెడ్డిలో నిర్వహించ తలపెట్టిన లభాన సమాజ్ ర్యాలీకి నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండల కేంద్రమైన తడ్కల్ దగ్గర ర్యాలీకి పయనమైన నాయకులను ఎస్ఐ విశ్వజన్, ఎఎస్ఐ నారాయణ వారిని అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా లభాన నాయకులు గోపాల్ హాజీరామ్ మాట్లాడుతూ తమను ఎస్టీ జాబితాలో కలుపుతామని 2015లో సిఎం కేసిఆర్ హామి చేశారని గుర్తు చేశారు. 5 దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, 1977కు ముందు తాము ఎస్టీ జాబితాలో ఉంటే అక్రమంగా తమను ఎస్టీ జాబితా నుంచి తొలగించారని వాపోయారు. 2015ల చెల్లప్ప కమిషన్ వేశారని, కమిషన్ నివేదిక ప్రకారం తమను ఎస్టీ జాబితాలో కలపాలని డిమాండ్ చేశారు. శాంతి యుతంగా చేస్తున్న చేస్తున్న ర్యాలీకి ప్రభుత్వం అడ్డంకులు కల్గిచడం సరికాదని హెచ్చరించారు. అర్ధరాత్రి అరెస్టు చేసిన లభాన రాష్ట్ర అధ్యక్షులు ధన్‌సింగ్ నాయకు, రాజారాం తండాకు చెందిన నాయకులు గోపాల్ హాజీరాం గోపాల్ భరద్వాల్, సురేష్ బర్డ్వాల్, ఎల్ల రేగడి తండాకు చెందిన పడవాల్ పురాన్ సింగ్, పడవాల్ హరిసింగ్, పడవాల్ పాల్‌సింగ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న ముకుంద్ నాయక్ తండా కాంగ్రెస్ శ్రేణులు

కంగ్టి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముకుంద్ నాయక్ తండా కాంగ్రెస్ శ్రేణులు శనివారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో కారెక్కారు. కంగ్టి మాజీ సర్పంచ్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ శ్రేణులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, నాయకులు సంజీవ్ తదితరులు ఉన్నారు.

మందిరానికి 5 లక్షలు, రోడ్డుకు 68లక్షలు

మండలంలోని ముకుంద్ నాయక్ తండాలో భవాని శ్రీ సేవాలాల్ మందిర నిర్మాణానికి 5లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రకటించారు. ఇదిలా ఉండగా బిటి రోడ్డు నిర్మాణానికి 68లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వివరించారు.

భద్రాచలం గోదావరిలో వినాయకుడికి నిమర్జనం

భద్రాచలం గోదావరి నదిలో గణపతిని నిమర్జనం చేస్తున్న దృశ్యం

సదాశివపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త పట్టణంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని ప్రతిష్టించుకున్న గణపయ్యను ఆలయ కమిటి బాధ్యులు భద్రాచలంలోని గోదావరి నదిలో గంగమ్మ ఒడికి చేర్చారు. 11 రోజుల పాటు భక్తులతో నిత్య పూజలందుకున్న వినాయకుడిని నిమర్జనం కోసం అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించుకుని గోదావరికి నదికి చేరుకుని నిమర్జనం చేశారు. గోదావరి నదిలో లంబోదరుడిని నిమర్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ కమిటి భజన భక్త బృందం బాధ్యులు, కౌన్సిలర్ ఆకుల శివకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు మల్లికార్జున్, పూర్ణచందర్, ఓదెల సంగమేశ్వర్, నాగేందర్, నర్సింలు, పరమేశ్వర్, ఆంజనేయచారి, సిద్ధివినాయక యూత్ సభ్యులు మరికంఠ, మణిదీప్, ప్రణీల్, ప్రేమ్, సాయి, హరిహర, కన్నా, మహిళా భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన కార్పోరేటర్

కొనసాగుతున్న రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో రోడ్డు నంబర్ ఎ3లో నిర్మాణం అవుతున్న సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ బూరుగడ్డం పుష్పనగేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. భరత్ పెట్రోల్ బంక్ నుంచి రోడఉడ్డు నంబర్ ఎ3 వరకు 6 మీటర్ల రోడ్డు వేయిస్తా అని హామి ఇచ్చినట్లు కార్పోరేటర్ పేర్కొన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించి రోడ్డు పెద్దగా విస్తరించేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు రవి కిరణ్ గౌడ్, నారాయణ, సిఎం మల్లేష్, పండరి, భాస్కర్, అమర్, ప్రీతి గౌడ్, అర్చన, శ్రీకాంత్‌రెడ్డి, యాదిరెడ్డి, అశోక్, నర్సింహయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, సెప్టెంబర్ 30.ప్రభాతవార్త: .

పూజాలో రాకేశ్‌చౌదరి కుటుంబ సభ్యులు,భక్తులు

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జల హనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజ నేయస్వామికి ప్రత్యేక పూజా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు రాకేశ్‌చౌదరి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను రాకేశ్‌చౌదరి కుటుంభ సభ్యుల చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాం జనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు రాకేశ్‌చౌదరి కుటుంభ సభ్యుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, అన్నదాతలు రాకేశ్‌చౌదరి కుటుంభసభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

చౌటకూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు (15 మంది) కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామికి ఆకర్షితులపై పార్టీలో చేరినట్లు పార్టీలో చేరిన యువకులు భేగరి శాంతయ్య, విజయ్‌కుమార్, సాయిలు, సదానందం, పాండు, మహమ్మద్ పాషా, కిష్టాఫర్‌లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, ఉపాధ్యక్షులు రామగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కైసర్, గ్రామ కమిటి అధ్యక్షులు వరకల రమేష్, ఉపాధ్యక్షులు ఆబేద్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య బిసి సెల్ అధ్యక్షులు కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షరీఫ్, మండల అడ్వైజర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి హజ్రత్ షాబుద్దీన్ తుర్కి జాతర ఉత్సవాలు

జహీరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త: ఈ నెల 1వ తారీఖు నుంచి మండలంలోని శేఖాపూర్ గ్రామంలోని హజ్రత్ శేఖ్ షాబుద్దీన్ తుర్కి 673వ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉర్సు కమిటి అధ్యక్షులు మొహమ్మద్ చప్పోద్దీన్, ఖజర్ యాపైలు తెలిపారు. ఆదివారం రాత్రి 8 గంటలకు గ్రామంలోని పోలీసు పటేల్, మాలిపటేల్ ఇంట్ల నుంచి సర్కారీ గంధం బయలుదేరి దర్గాకు చేరుకుని ఖద్దర్‌ను దర్గాకు సమర్పిస్తారన్నారు. దర్గా ఆవరణలో కవాలి కార్యక్రమం ఉంటుందన్నారు. సోమవారం రాత్రి 8 గంటలకు హైద్రాబాద్‌లోని మక్త ఖైరతాబాద్, మెహది పట్నం నుంచి యువకుల ఆధ్వర్యంలో గంధాలు భక్తి శ్రద్దల మధ్య దర్గాకు తీసుకువస్తారన్నారు. దర్గాలో మొదటి రోజు ప్రముఖ ఖవాలీ దార్లు అయిన ముజ్తాబా అజిజ్ నాజల ఆధ్వర్యంలో ముంబై, మహారాష్ట్ర, ఉత్తర బారత్ దేశం, అనిస్ నవాబ్ ఢిల్లీ ఉత్తర భారత దేశంల మధ్య ఖావాలి పోటీ ఉంటుందన్నారు. రెండవ రోజు సైతం రాత్రి 9 గంటలకు ఖవాలి పోటీలు ఉంటాయన్నారు. ఉర్సు ఉత్సవాలకు మహారాష్ట్రలోని ముంబై, పూణె, ఔరంగబాద్ ఉస్మానాబాద్, ఉద్గీర్, షోలాపూర్, కర్నాటకలోని చించోలి, గుల్బార్గా, భాల్కి, బీదర్, తెలంగాణలోని హైద్రాబాద్, జహీరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, అందుకు భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు తారా విద్యార్థులు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 30,